విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



ఎమ్మెల్సీ ఎన్నికలు పారదర్శ నిర్వహణకు ఏర్పాటు పూర్తి

కలెక్టర్, ఎన్నికల అధికారి కెవిఎన్ చక్రధర్‌బాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియను పారదర్శంగా సజావుగా, ప్రశాంత వాతా వరణం లో నిర్వహించేలా అన్నీ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిం చడంతో పాటు సూక్ష్మ పరిశీల కులను నియమించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కెవిఎన్ చక్రధర్ బాబు తెలిపారు. జిల్లాలో పట్టభద్రు లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్. చక్రధర్ బాబు, నెల్లూరు నగరంలోని డి.కె.డబ్ల్యూ కళాశాలలో నెల్లూరు డివిజన్ కు సంబం ధించి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీ లించి అధికారులకు, పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్స్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు డివిజన్ కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటర్ మార్క్ కాపీతో పాటు పోలింగ్ సామాగ్రిని సంబంధిత పోలింగ్ సిబ్బందికి ఇచ్చామని, ఆదివారం సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొంటారన్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు పోలింగు ప్రక్రియమొదలై సాయం త్రం4 గంటల వరకు ఉంటుం దన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తిం చేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తు న్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుతో పాటు వేసవి కాలం దృష్ట్యా పోలింగ్ రోజున ఓటర్లుకు తాగునీటి సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎమెల్సీ ఎన్నికల నిర్వహణకు గాను 1350 మంది పోలీసు సిబ్బందిని, 1729 మంది పోలింగ్ పోలింగ్ సిబ్బందిని నియమిం చినట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన పెన్నుతో మాత్రమే మార్క్ చేయాల్సి వుంటుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియను పారదర్శంగా సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్నీ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించడంతో పాటు సూక్ష్మ పరిశీలకులను నియమిం చామన్నారు. ఓటర్లందరికి ఓటరు స్లిప్స్ ను పంపిణీ చేశామని ఓటరు ఓటు వేసేందుకు ఓటర్ స్లీప్ తో పాటు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్ వంటి 12 రకాల ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకురావాల్సివుంటుందని కలెక్టర్ తెలిపారు. గుర్తించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు వెబ్ కాస్టింగ్ లైవ్ ఏర్పాటుతో పాటు అదనంగా పోలీసు సిబ్బందిని నియమిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. డివిజన్,జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎమెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటుహక్కును వినియోగించు కోవాలని ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ బాబు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత, జిల్లారె వెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, నెల్లూరు ఆర్డీఓ మాలోల పాల్గొన్నారు.

డ్రగ్ మాఫియా నుండి యువతను కాపాడండి

విశాలాంధ్ర-కందుకూరు: రాష్ట్రంలో పెట్రేగిపోతున్న డ్రగ్ మాఫియా మెడికల్ మాఫియా నుండి యువతను రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యత అని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కన్వీనర్ మున్నా అన్నారు. స్థానిక కోటారెడ్డి భవన్లో అఖిల భారత యువజన సమాఖ్య కందుకూరు నియోజకవర్గ అధ్యక్షులు చేకూరి దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఏఐవైఎఫ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఏఐవైఎఫ్ కన్వీనర్ మున్నా మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం యువతను పక్కదారి పట్టిస్తూ వారి ప్రాణాల మీదకు తీసుకొస్తున్న కొంతమంది రాజకీయ నాయకుల నుండి కాపాడుకోవలసిన బాధ్యత అధికారులు, యువత కుటుంబాలపై ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధిక పన్ను భారాలు మోపడంతో ప్రజలు ఇబ్బంది పెడుతుంటే ప్రైవేటు కార్పొరేట్ వైద్యశాలలు ఏ చిన్న వ్యాధి వచ్చిన పరీక్షలు పేరుతో అధిక వసూలు చేస్తూ మెడికల్ మాఫియాగా తయారై ప్రజలను మరింత పీల్చి పిప్పి చేస్తున్నారని ఆయన ఆవేదనట్లు చేశారు. ప్రజలకు సక్రమమైన పాలన అందించాల్సిన నాయకులు వీటిని అరికట్టలేకపోతున్నారంటే దాని వెనక మర్మం ఏమిటని ఆయన అన్నారు. త్వరలో సోషల్ మీడియా సమావేశం జరుగుతుందని ఆ సమావేశానికి అధిక సంఖ్యలో యువత పాల్గొని చెడు దారిన పడుతున్న యువతకు మార్గదర్శకులుగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, ఏఐవైఎఫ్ నాయకులు మధు వెంకట్రావు బొల్లోజుల మణికంఠ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగుకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చనున్న తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తహశీల్దార్ సుభద్రమ్మ ,ఎంపీడీవో ఎం భాస్కర్ తెలిపారు. ఏఎస్పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్సై నరేష్ తో కలిసి ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కు మండ లంలో 1170 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కు పోలింగ్ కేంద్రం 79 లో 50 మంది మాత్రమే మండలంలో ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని వారు తెలిపారు. ఓటర్లు వారికి సంబంధించిన గుర్తింపు కార్డులు చూపించి ఓట్లు వేసేందుకు రావాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు వాటర్ బాటిల్స్ ఇంకు బాటిల్ ,మారణాయుధాలు, మంటను కలిగించే ఏదైనా వస్తువులు తీసుకొని రాకూడదని వారు తెలిపారు. ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా పోలింగ్ బూత్ వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై నరేష్ తెలిపారు. సిఐ,డిఎస్పీల పర్యవేక్షణలో ఎస్ఐ తో పాటు ఒక ఏ ఎస్ ఐ, హెడ్ కానిస్టేబుల్ సుమారు పదిమంది పోలీస్ సిబ్బంది, ముగ్గురు ఏ ఆర్ పోలీస్ లు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- ఉదయగిరి: తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ పట్టబద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికకు ఏర్పాట్లు అధికారులు ఏర్పాట్లు చేశారు ఆదివారం తహశీల్దారు సానా శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో హైజాక్ ప్రవీణ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరగను న్నాయని తెలిపారు. ఓటు కలిగిన ప్రతి ఒక్కరు గుర్తింపు కార్డుతో పోలింగ్ బూతుకు వచ్చి తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. మండల పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 116 ఓట్లు ఉండగా బట్టభద్రుల ఓట్లు 1390 ఉన్నాయని అన్నారు. ఎంపీడీవో ఆవరణలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో రెండు పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని ఉపాధ్యాయ, పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల సిబ్బందికి సహకరించి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు.

కారు బోల్తా -ఇద్దరు మృతి

ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మర్రిపాడు: ప్రకాశం జిల్లా కనిగిరి సమీపాన కాశిరెడ్డి నగర్ వద్ద కారు అదుపు తప్పి రోడ్డు పక్కన బోల్తా కొట్టింది. ఈ ప్రమాదం లో కారులో ఉన్న తండ్రీ, కొడుకులు మృతి చెందగా మరో ఇద్దరు కి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన వ్యక్తులు నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం రాంపల్లి గ్రామానికి చెందిన నర్రా కోటేశ్వరరావు, కుమారుడు నర్రా బ్రహ్మానాయుడుగా పోలీసులు గుర్తించారు. తీవ్ర గాయాల పాలయిన తల్లి సత్యవతిని హాస్పిటల్ కి తర లించారు.

శ్యామ్ ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిని గెలిపించాలి

విశాలాంధ్ర-కందుకూరు: విద్యావంతుడు పెర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కందు కూరు శాసన సభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి పటభద్రుల , ఉపా ధ్యా యుల ఓటర్లుకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ తరుపున పట్టభద్రుల , ఉపాధ్యాయుల గొంతు వినిపిం చేందుకు పెర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డిలను నిలబెట్టిం దన్నారు. వైసీపీ బలపరిచిన అభ్యర్థి పై వ్యక్తిగత విమర్శలు చేయటం తగదన్నారు. టీడీపీ బలపరిచిన అభ్యర్థి ఏమైనా నితి వంతుడా అని ప్రశ్నించారు. ఎదుటివారి పై బురద చల్లెటప్పుడు ఆ బురద కూడా తన పై పడుతుందని గమణిం చాలన్నారు. వైసీపీ బల పరిచిన అభ్యర్థులు గెలుపు తథ్యమన్నారు. కందుకూరు నియోజక వర్గంలోని పట్టభద్రులు , ఉపాధ్యాయులు శ్యామ్ ప్రసాద్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మైనార్టీల భూములను మైనారిటీలకు అప్పగించాలి

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: కొత్తూరు అంబా పురంలో నవాజ్ ఖాన్ పేటలో మైనారిటీ సంక్షే మం కోసం కేటాయించిన భూములు మీదా సంత పేట సీపీఐ కార్యా లయంలో మీడియా సమావేశం నిర్వహించారు. అంబాపురం నవాజ్ ఖాన్ పేటలో మైనారిటీ లకు సంబంధించిన 11 ఎకరాల భూము లు బలహీన వర్గాలను మధ్యలో పెట్టి లాండ్ మాఫియా ఆక్రమించు కొని ప్లాట్ లకు విభజించి అమ్ము తున్నారు. ఇది దుర్మార్గం ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముస్లిం మైనారిటీలు ఆర్థికంగా వెనుక బడి ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం మైనారిటీల స్కాలర్ షిప్ రద్దు వేసింది, మైనారిటీలు చదువుకు దూరం అవుతున్నారు. మైనారిటీల సంక్షేమం కోసం కేటాయించిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయ్. మైనా రిటీల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంత చేసినా తక్కువే. ప్రభుత్వం వెంటనే స్పందించి మా భూములు మాకు అప్పగించాలన్నారు. మా భూములు మాకు అప్పగించాలి లేని పక్షంలో మైనార్టీలను కలుపు కొని భూములు స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ జియా ఉల్ హక్, సయ్యద్ సిరాజ్, మొహమ్మద్ షబ్బీర్, అల్లావుద్దీన్ అజీజ్ అహమద్, మొహమ్మద్ ఉమర్ , హాఫీజ్‌ఉల్లా, లతీఫ్, షాహుల్, హాజీ మొహమ్మద్ హనీఫ్, రెహ్మాన్, ముజాహిద్, జావిద్, షబ్బీర్, జమీర్, జావిద్, సుబహాని పాల్గొన్నారు.

అధికారం ఉన్నా లేకున్నా పార్టీ ఉంటుంది: మంత్రి

విశాలాంధ్ర - నెల్లూరు: కొత్తగా ఏర్పాటు అయ్యే రాజకీయ పార్టీలు అధికారం ఉంటేనే మను గడలో ఉంటున్నాయని లేక పోతే కనుమరుగవు తున్నా యని, అయితే వైసిపి అధికారం ఉన్నా లేకున్నా ఉంటుందని ప్రజల గుండెల్లో ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితెలిపారు. ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని పొట్టెంపాడులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేటితో 12 వసంతాలు పూర్తిచేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెట్టిన రోజని ఆయన తెలిపారు. గతంలో కాసు బ్రహ్మానందరెడ్డి, చిరంజీవి వంటి వారు రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసి తదుపరి జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీలు అధికారంలోకి రాకపోవడంతో కనుమరుగైపోయాయన్నారు. అయితే వైసీపీ ఏర్పాటైన తర్వాత వచ్చిన ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల పక్షాన ఉండి నాడు చంద్రబాబు నాయుడుతో పోరాటం చేసిందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీని తమ పార్టీకి ప్రజలు కట్టబెట్టారన్నారు. అయితే అధికారులకు వచ్చినప్పటినుండి నేటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, మరోవైపు గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ పోతుందని అందువల్ల తమ పార్టీ ప్రజల గుండెల్లో ఎన్నటికి నిలిచిపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గంగవరం సుగుణ, జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య, పొట్టెంపాడు మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి,నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు శివప్రసాద్, పోలిరెడ్డి చిన్నపరెడ్డి,చెంగా రెడ్డి, కాకుటూరు లక్ష్మణ రెడ్డి, గండవరపు సూరి,సర్పంచులు జనార్దన్ రెడ్డి, అన్నా బత్తిన కృష్ణవేణి పాల్గొన్నారు.

టిడిపి మండల అధ్యక్షునికి మండల నాయకులు శుభాకాంక్షలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండల టీడిపి అధ్యక్షుడు దందో లు వేంకటేశ్వ రరెడ్డి గత30 సంవ త్సరాల నుండి టిడిపి అభివృద్ధికి కృషి చే స్తూ మండలం లో అందరి వా డుగా పార్టీకి సేవలం ది స్తున్నారు. దందోలు వెంక టేశ్వర్లు రెడ్డి 56 వ పుట్టినరోజు శుభ సందర్భంగా ఆదివారం రాపూరు మండ లం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి వెంకటేశ్వర్లురెడ్డికి శాలువాతో, పూల మాలలతో, పుష్పగుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో టిడిపి తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్య క్షులు కొండ్లపూడి రాఘవరెడ్డి, రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి పచ్చిగళ్ళ రత్నం, బొ మ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, బత్తల సాయికుమార్, చింత గుంట రాజా, రమేష్,పోలయ్య రాజా పాల్గొన్నారు.

ఘనంగా

వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు: పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పార్టీ జెండాను ఎగరవేశారు. అనంత రం వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి నివా ళ్ళు అర్పించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ ఎదుర్కొన్న కష్టాలు పార్టీని ఆధికారంలోకి తీసుకుని రావటానికి రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన పోరాటం గురించి వైసీపీ శ్రేణులకు వివరించారు. రాబోయే 2024 ఎన్నికలలో తిరిగి వైసీపీ ఆధికారంలో తీసుకుని రావటానికి వైసీపీ కార్యకర్తలు , కన్వీనర్లు , గృహసారధులు సమిష్ఠిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం కేకను కట్‌చేసి పార్టీ నాయకులకు, కార్య కర్త లకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వసంత రావు, తొట్టెంపూడి శ్రీనివాసులు, ఇంటూరి మాధవ, గంగిరెడ్డి, షేక్ రఫీ, జాజుల కోటేశ్వరరావు, ముప్పవరపు కిషోర్ , ఆవుల మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య, గంగవరపు వెంకట రావు , కూనం రామకృష్ణ రెడ్డి , గుమ్మడి నరసయ్య, ముక్కుపోగు రెడ్డి, చీర్ల నారాయణ ,యన్నాబత్తిన మాల్యాద్రి , పిడికిటి శంకర్ , రవి , షేక్ బికారి తదితర నాయకులు పాల్గొన్నారు.

నుడా చైర్మన్ కుమార్తె రిసెప్షన్ కు ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - నెల్లూరు: నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ కుమార్తె ఉషశ్రీ, ప్రశాంత్ రిసెప్షన్ కార్యక్రమం విజయవాడలోని ఏ కన్వర్షన్ హాల్లో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిఎస్పి

విశాలాంధ్ర- నెల్లూరు: ఈనెల 13న జరగ నున్న తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో కొమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ సుధాకర్ రావు తో కలిసి కందుకూరు డిఎస్పి కండే శ్రీనివాసరావు ఆదివారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని 30 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ముఖ్యంగా పోలింగ్ రోజున నిరంతర పర్యవేక్షణకు గుడ్లూరు సర్కిల్ పరిధిలో నిఘా కోసం నెల్లూరు దిశ డిఎస్పి సుధాకర్ బాబును ఎస్పీ నియమించినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ ప్రశాంత వాతా వరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఆర్ఐ హనుమాయమ్మ , పోలింగ్ సిబ్బంది, విఆర్వోలు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయి విద్యపై అవగాహన అవసరం

సింహపురి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రతినిధులు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: పదవ తరగతి ఇంటర్మీడియట్ ఆపై ఉన్నత స్థాయి చదువు లకు విద్యార్థులకు, తదితరులకు అవగా హన అవసరమని సింహపురి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రతినిధులు పేర్కొ న్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక టిడిపి కార్యాలయానికి ఎదురుగా ఉన్న సింహపురి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ కన్సల్టెన్సీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా సింహపురి ఎడ్యుకేషన్ సర్వీసెస్ కన్సల్టెన్సీ నిర్వాహకుడు సుధాకర్ మాట్లాడుతూ సింహపురి మెడికేషనల్ సర్వీస్ కన్సల్టెన్సీ ప్రారంభించి 5 వసంతాలు పూర్తి చేసుకొని 6వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. ఈ క్రమంలో ప్రతి విద్యా సంవత్సరం ఆఖరిలో ఇంజనీరింగ్ మెడికల్ మరియు అగ్రికల్చర్ తదితర ఉన్నత స్థాయి విద్యపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే బెంగుళూరు చెన్నై హైదరాబాద్ విశాఖపట్నం తదితర ప్రాంతాలకు చెందిన వివిధ విద్యాసంస్థల ప్రతినిధులతో శనివారం విద్యార్థు లు తల్లి దండ్రులకు ఉన్నత స్థాయి నిత్యపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుపేద కుటుంబాలలోని ప్రతిభ కలిగిన విద్యార్థులు ఇంజ నీరింగ్ డాక్టర్స్ కావాలనే ఆశలు అడియాసలుగానే మిగిలిపోతు న్నా యన్నారు. అటువంటి వారి కలల సాధనకే సింహపురి ఎడ్యుకేషనల్ సర్వీస్ కన్సల్టెన్సీని ప్రారంభించడం జరిగిందన్నారు. సింహపురి ఎడ్యుకేషనల్ సర్వీస్ కన్సల్టెన్సీ ద్వారా అనేకమంది విద్యార్థిని విద్యార్థు లకు విదేశీ విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారని తమ సంతోషాన్ని వ్యక్త పరిచా రు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ అనుమతి కలిగిన విద్యాసంస్థల్లో మాత్రమే విద్యను అభ్యసించే విధంగా తగు ప్రణాళికలు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు చెన్నై హైదరాబాద్ వైజాగ్ హైదరా ప్రాంతాలకు చెందిన విద్యాసంస్థల ప్రతినిధులు సుబ్బారెడ్డి, మహేం ద్ర నాయుడు, రమణారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పా ల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణను పరిశీలించిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: సోమవారం జరిగే పట్టభద్రు ల, ఉపాధ్యా యుల ఎంఎల్ సి ఎన్నికలు పో లింగ్ బూత్ ఏర్పాట్ల పరి శీ లన లో రాపూరు మండలం నాయ కులు రాపూరు మండల వ్యవసాయ మార్కె టింగ్ వైస్ చైర్మన్ గంగిశెట్టి వేంకటేశ్వర్లు,మండల జెసిఎస్ ఇంచార్జీ దందోలునారాయణరెడ్డి, మండ ల మాజీ కన్వీ నర్ కాలంనాటి మధుసూధన రెడ్డి, కేతు సుబ్బారెడ్డి,ఏటూరు విజయం శేఖర్ రెడ్డి, అనిల్ కు మార్ రెడ్డి,మునగాల వెంకటా పురం విజయ్,పిల్లి వెంకటేశ్వ ర్లు, రేవూరివరబాబు,కె.వి రమ ణయ్య, మట్టెం మునింద్ర నాయకులతో రాపూరు లో బాలుర హై స్కూల్ లో ఏర్పాటు చెసిన పోలింగ్ బూత్ లో ఎన్నికల ఏ ర్పాట్లను రాపూరు వైసిపినాయకులు ఆధ్వర్యంలో ఏర్పాట్ల ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి,గంగిశెట్టి వేంక టేశ్వర్లు, కాలంనాటి మధుసూ ధన రెడ్డి పోలింగ్ బూత్ వద్ద ఎటువంటి అవాం ఛనీయ సం ఘటనలుజరగ కుండా ప్రశాంతం గా జరిగే విధంగా ఏర్పాట్లను చేయాలని వారు అధి కారులను కోరారు.

బోగోలులో ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వంసిద్ధం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలో సోమవారం జరగబోవు ఎంఎల్ సి ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. విశ్వనాద ?రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగబోవు ఎన్నికలలో64వ పోలింగ్ బూత్ లో ఉపాధ్యాయు ల నియోజక వర్గానికి సంబంధించి47 మంది 129, 129ఏ పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించి1395 మంది వారి ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైనపోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని పోలింగ్ కేంద్రానికి 100మీటర్ల దూరంలో ఇతరులను నిలుపుదల చేస్తామని తహశీల్దారు ఆనాటి లక్ష్మీనారాయణతెలిపారు. ఎన్నికల ఏర్పాట్లను ఆదివారం ఇంచార్జి ఎంపీడీవో శ్రీదేవి సబ్ ఇన్స్పెక్టర్ ఆదిలక్ష్మి రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పర్యవేక్షించారు.

ప్రాణాలకు రక్షణ కల్పించండి

- డాక్టర్ తానిగుంట శివకుమార్ వేడుకోలు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: తాను అద్దెకు ఉంటున్న గృహ యజమాని వసీం అక్ర మ్, మరొకరు కార్తీక్ నుంచి ప్రాణహాని ఉం దని నెల్లూరుకు చెందిన డాక్టర్ తానిగుంట శివ కు మార్ పేర్కొన్నారు. నెల్లూరులోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కోవూరు మండలం పోలిరెడ్డి పాలెం లో రాను వసీం అక్రమ్ కు చెందిన ఇంటిలో అద్దెకు ఉంటున్నానని, అదే ఇంటిలో పై అంతస్తులో వాదనాల కార్తీక్ కూడా నివాసం ఉంటున్నా మని తెలిపారు. తన ఇంటికి సీసీ కెమెరా అమర్చుకుంటుండగా ఈ విషయమై వాదనాల కార్తీక్ తనతో వాగ్వాదానికి దిగాడని డాక్టర్ శివకుమార్ తెలిపారు. వాదనాల కార్తీక్ కి ఇంటి యజమాని వసీం అక్రమ్ మద్దతు ఇచ్చారని, ఇద్దరు కలిసి తనపై దాడి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన తల్లిని కూడా వారు మానసికంగా వేదించి శోభకు గురి చేశారని కన్నీటి పర్యంతం అయ్యారు. వారిద్దరు పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక పోరు పోలీసు లకు ఫిర్యాదు చేశామని వారు కూడా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకొని తనకు తన కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో "ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ వ్యవస్థలో చోటు చేసుకుంటున్న విధానాలు, వాటి పరిణా మా లు" అనే అంశంపై చేస్తున్న పిహెచ్.డి.లో భాగంగా వివరణాత్మక వ్యాసాన్ని (థీసిస్) పుస్తక రూపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సమర్పించారు. మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ వ్యవస్థపై నెల్లూరు జిల్లాను యూనిట్ గా తీసుకొని నిర్వహిస్తున్న పిహెచ్.డి. పరిశోధనలో భాగంగా, వివరణాత్మక వ్యాసాన్ని సమర్పించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న అనేక రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వాటి పరిణామాలపై అధ్యయనం చేసి, సమాచారాన్ని సేకరిం చామన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల నుండి సమాచారాన్ని సేకరించి, వివరణాత్మక వ్యాసాన్ని సమర్పించామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందిస్తున్న కార్యక్రమాలపై ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని పిహెచ్.డి. పూర్తి చేసిన తర్వాత పుస్తక రూపంలో ప్రచురణ చేయాలని భావిస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందుతున్న పథకాలు, ప్రజల స్పందన, పుస్తక రూపంలో ప్రతిఒక్కరికీ తెలియాల్సిన అవశ్యకత ఉందన్నారు. పిహెచ్.డి. పరిశోధన చేయడంలో తనకు సహాయ సహకారాలు అందిస్తున్న విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కి, రిజిస్ట్రార్‌కి, తనకు గైడ్లుగా వ్యవహరించిన ప్రొఫెసర్లు సుజా నాయర్‌కి, ప్రొఫెసర్ మధుమతికి, యూనివర్సిటీ సిబ్బంది కి, పంచాయతీరాజ్ వ్యవస్థపై తమ సలహాలు, సూచనలు తెలిపిన ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు, అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా పెనుశిల లక్ష్మినరసింహ స్వామి స్వాతి నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో స్వయం భువుగా వెలసి భక్తుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న పెనుశిల లక్ష్మినరసిం స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్ష త్రం సందర్భంగా శనివారం ఉదయం 5గంటలకు మూల మూ ర్తికి అభిషేకం, చందనా లంకారం ప్రత్యేక పుష్పలంకరణలో స్వామిని భక్తులు ద ర్శించు కున్నారు తదుపరి నృసింహ హో మం, కళ్యాణోత్సవం, సాయంత్రం బంగారు గరుడ సేవ, ఆ స్థానం కార్యక్రమాలు ప్రధాన అర్చకు లు సీతారామయ్య స్వామి, పెం చల పెంచలయ్య స్వామి, అర్చకులు శశిస్వామి, నాగరాజు స్వామి, త్రినాథ్ స్వామి,వినోద్ స్వామి, మల్లికార్జున స్వామి, మధుస్వామి, సాయి స్వామి, వర్ధన్ స్వామి తదితర ఆర్చకుల వేదమంత్రాల నడుమ నిర్వహిం చారు. సాయంత్రం బంగా రు గరుడసేవ అంగ రంగ వైభ వంగా స్వామి వారి నక్షత్రం స్వా తి నక్షత్ర వేడుకలను ఆలయ పాలకవర్గ చైర్మన్ చెన్ను. తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జనార్ధన రెడ్డి పర్యవేక్షణలో ఆలయ అధికారులు, సిబ్బంది లక్ష్మీనారాయణ, సా రథి, పెంచలస్వామి, పెంచలరెడ్డి, కళ్యాణ్,నారాయణ, తదితర అధికారులు, సిబ్బందితో నిర్వహించారు.

ఆదాల కార్యాలయంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన తరుణంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యు లు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యా లయంలో 13వ వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిళ్ళ గౌరీ అధ్యక్షతన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. వైసీపీ 13వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయిం చిన కేక్ ను విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తురుపు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, దక్షణమధ్య రైల్వే బోర్డు మెంబర్ స్వర్ణ వెంకయ్య, సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి,కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్ రెడ్డి, రామ్మోహన్ ఒరిస్సా శ్రీనివాసరెడ్డి,రియాజ్, తాళ్లూరు అవినాష్, షేక్ సత్తార్, నూనెమల్లికార్జున యాదవ్, కోడూరు కమలాకర్ రెడ్డి, బట్టేపాటి నరేంద్ర రెడ్డి, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మొయిళ్ళా సురేష్ రెడ్డి, ఆదిరెడ్డి, బెజవాడ మేఘనాథ్ సింగ్, సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, లేబూరు పరమేశ్వర్ రెడ్డి, ఏంబేటి ఏసు నాయుడు, వంశి, సాయి రెడ్డి, కమల్, అబూబకర్ , అల్లా బక్షు, ఒట్టూరు సుధాకర్ యాదవ్, హంషీద్ అలీ, శేషు, చంద్రమౌళి, వినోద్ కుమార్ రెడ్డి, పుల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సురేష్, నేస్తం వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, నరసింహారావు, మధు పాల్గొన్నారు.

ఆత్మకూరులో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన ఓటర్లు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినిగించుయోగించుకునేలా అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ఎన్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు తెలిపారు. ఆత్మకూరులోని పాలెటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆదివారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్. చక్రధర్ బాబు, పరిశీ లించి అధికారులకు, పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన సూక్ష్మ పరిశీలకులకు ఏర్పాటుచేసిన కౌంటర్ ను, స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్స్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఆదివారం సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, వెబ్ కాస్టింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొంటారన్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలై సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తించుటకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తించుటకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుతో పాటు వేసవికాలం దృష్ట్యా పోలింగ్ రోజున ఓటర్లుకు తాగునీటి సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు

కలెక్టర్ వివరించారు. పోలింగ్ ప్రక్రియ ను పారదర్శకంగా సజావుగా, ప్రశాంత వాతావరణం లో నిర్వహించేలా అన్నీ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వ హించడంతో పాటు సూక్ష్మ పరిశీల కులను నియమించడం జరిగిందన్నారు. గుర్తించిన క్రిటి కల్ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు వెబ్ కాస్టింగ్ లైవ్ ఏర్పాటు తో పాటు అదనంగా పోలీసు సిబ్బందిని నియ మిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి రెండు గంటలకు నమోదైన పోలింగ్ శాతం తెలియచేసే విధంగా అన్నీ ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కార్యక్ర మాలను నిర్వహిం చా మన్నారు. ఓటర్లందరికి ఓటరు స్లిప్స్ ను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన పెన్ను తో మాత్రమే మార్క్ చేయాల్సి వుంటుందని కలెక్టర్ తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లందరూ స్వచ్ఛం దంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఈ సందర్భం గా జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ బాబు, ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ఆత్మకూరు ఆర్.డి.ఓ కరుణ కుమారి, మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- ఉదయగిరి: పట్టణంలోని ట్యాంక్ బండ్ సమీపంలోని వైసీపీ కార్యా లయంలో వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం పార్టీని స్థాపించారని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి చేశారని ముఖ్యంగా అమ్మ ఒడి విద్యా జీవన ఆరోగ్యశ్రీ ప్రజా రాజ్యకమైన పథకాలుగా ప్రజలు గుర్తించారన్నారు. రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అర్హు లందరికీ సంక్షేమ ఫలాలను అందించారన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు న్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. మొదట వైసీపీ జెండాను ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేశారు కేకును కార్యకర్తలకు మంచి పెట్టారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి దాసరపల్లి సర్పంచ్ సయ్యద్ సయ్యద్ గౌస్ , మొహిదీన్ వార్డు సభ్యులు ఉప్పుటూరి శ్రీను, జిల్లా వత్తు బోర్డు డైరెక్టర్ గడాల్సి ఎస్ధాని , జిల్లా డిడిసి డైరెక్టర్ కిల్జి సలీం, మండల నాయకులు మూలే సుబ్బారెడ్డి వెంగళరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -లింగసముద్రం : లింగసముద్రం మండల కేంద్రంలోమండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైసిపి జెండాను తిరుపతి రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు నెరవేర్చందుకే జగన్మోహన్ రెడ్డి వైసీపీ స్థాపించారన్నారు. ఏ ఆశయాలు సిద్ధాంతాల కోసం పార్టీ స్థాపించారు ఆ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజల ఆశలను ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నారని అన్నారు ఈ నెల 13న రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించేందుకు హోటళ్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపు ఇచ్చారుఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ వరికుటి కృష్ణారెడ్డి, కేశంరెడ్డి కృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షఫీ, వివిధ గ్రామాల సర్పంచులు, బిక్కమంతుల ఓంకారం, చీమల శ్రీను, బత్తిన మధు, వెన్నపూస కొండారెడ్డి, కనకం వెంకటేశ్వర్లు, పూరిమెట్ల శ్రీను,ఆనందరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆనాడు ప్రజలు పడుతున్న కష్టాలు, బాధలు చూసిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ వైసీపీని స్థాపించి వారి వెంట నడిచారని, నేడు అధికారంలోకి వచ్చాక ఆయన చేస్తున్న సంక్షేమ పథకాలతో జనమంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడుస్తున్నారని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. మంగళ వారం వైసీపీ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే మేకపాటి కార్యాలయంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసీయస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్యల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత వైసీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ స్థాయి కేక్ కట్ చేసి కార్య కర్తలకు పంచి పెట్టారు. ప్రతి ఒక్కరూ వైసీపీ 13వ ఆవిర్భావం సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన సంక్షేమాభివృద్ధి పాలనకు నీరాజనాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా వైసీపీ కార్యాలయంలో వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం మంత్రి కాకాణి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జిల్లా కార్యాలయంలో మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసిన మంత్రి, ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర -మనుబోలు: మండ ల కేంద్రమైన మనుబోలులో మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వజ్రమ్మ మాట్లా డుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు అండగా నిలు స్తుందని పేర్కొన్నారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అలుపెరగని పోరాటం చేస్తున్నారని చెప్పారు. మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, పేదల సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారని చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రతి పది రోజులకి వారానికి మండలానికి వచ్చి ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాయకులు కార్యకర్తలు ఆనందంగా జరుపుకుం టున్నామన్నారు .ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 90 శాతం నెరవేర్చిన ఘనత దేశంలోనే వైసీపీకి చెందుతున్న వారు .పార్టీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరం అడుగు పెడుతోంది. పార్టీ కోసం మరింత కష్టపడి పని చేస్తామన్నారు. అంతకు ముందు పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో చిటుమూరు అజయ్ కుమార్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ముంగ రవీందర్ రెడ్డి, బొమ్మిరెడ్డి పార్థీశ్వర్ రెడ్డి, చైతన్య రెడ్డి, కిషోర్ నాయుడు, గిద్దంటి రమణయ్య, మాజీ ఎంపిటీసి చలగల దయాకర్, గుంజి రమేష్ తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముత్తుకూరు: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఆదివారం పార్టీ ఏర్పాటయి 12 ఏళ్లు పూర్తి చేసుకుని 13వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించు కుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఏర్పాటైనప్పటినుండి తాను వైసిపిలో కొనసాగుతున్న నని తెలిపారు. అలాగే తనతో పాటు మండలంలో అనేకమంది వివిధ పార్టీల నుండి తమ పార్టీలోకి వచ్చారని ప్రతి ఒక్కరికి పార్టీలో నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానాన్ని కల్పించామన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఎదురు దెబ్బలు తినడం జరిగిందని అలాంటి సందర్భాలను కూడా నాయకులు కార్యకర్తలు సహనంతో ఉన్నారని ఆయన తెలిపారు. అధికారంలో ఎక్కువ వచ్చాక ప్రతి ఒక్కరిని గుర్తించి వారు కోరిన విధంగా ఆయా గ్రామాలలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కూడా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటీసి బందెల వెంకటసుబ్బయ్య, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ముత్యం గౌడ్, ముత్తుకూరు సర్పంచ్ గూడూరు లక్ష్మి పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా వైసీపీ కార్యా లయంలో వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం మంత్రి కాకాణి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జిల్లా కార్యా లయంలో మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పని ఓ నాయకుని విశ్వసనీయతకు ప్రతీక ఈ పార్టీ అన్నారు. రాజకీయ కుట్రలకు, అక్రమ కేసులకు తలొగ్గని ఒక్క ధీరుని ప్రస్థానం ఈ పార్టీ అన్నారు. మహా నేత వైఎస్సార్ సంక్షేమ పథకాలే జెండాగా ప్రజల ఆశలే ఊపిరిగా పురుడు పోసుకున్న ప్రజా పార్టీ వైసీపీ అన్నారు. గత 12 సంవత్సరాలుగా పోరాటబాటలో ప్రస్థానాన్ని సాగిస్తూ 13 వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భం ఒక మనిషిని అణగదొక్కడానికి ఎన్నో రకాల కుట్రలు. ఒక పార్టీ ఎదగకుండా ఎన్నో వైపుల నుంచి దాడులు.. అయినా జగన్ నడిచాడు, జనాన్ని గెలిచాడు అన్నారు. పార్టీ బరిలో నిలిచింది, ప్రభంజనం సృష్టించింది. సవాళ్లనే సోపానాలుగా మలు చుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్థానం ఇది అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పదమూడేళ్ళ ప్రయాణం ఇది అన్నారు. సంక్షేమ పథకాల ప్రదాతగా తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన వైఎస్ రాజశేఖరరెడ్డి వారసత్వాన్ని కొనసాగించడానికి జగన్‌మోహన్ రెడ్డి ముందడుగు వేస్తున్నారన్నారు. పూర్తి ప్రతికూల పరిస్థితు ల్లోనూ వైఎస్సార్ కాంగ్రెస్‌ను పదమూడేళ్ళ లో తిరుగు లేని .ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వెనుకడుగు వేయ కుండా హామీలను అమలుచేసే యజ్ఞంలో మునిగి పోయారు. తన పదేళ్ల కృషితో,13 ఏళ్ల వైసీపీ రాజకీయ ప్రస్థానంలో జగన్ తన తండ్రిలాగే ప్రతి పేదవాడి గుండెల్లో కొలువు దీరాలని అప్రతి హతంగా ముందుకు సాగుతున్నారన్నారు.

డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- ఉద యగిరి: తూర్పు రా య ల సీమ పట్ట భద్రు ల శాసన మం డలి ఎన్నికల సంద ర్భం గా ఆదివారం ఇంచార్జ్ హోంగార్డ్ డీఎస్పీ ఎస్ చంద్ర మోహన్ పోలింగ్ బూతులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ బూత్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆయన అన్నారు. అదేవిధంగా పోలింగ్ బూత్ కు 200 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులు గుంపులుగా కూడా రాకూడ దన్నారు. నిబంధనలు అతిక్ర మిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సిబ్బంది ఓటర్లతో మర్యాద పూర్వకంగా నడుచు కోవాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన వారు సిబ్బందికి సహకరించి ఓటు వేసు కోవాలన్నారు. పోలింగ్ బూతులను పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఐజాక్, ప్రవీణ్, సీఐ వి గిరిబాబు, ఎస్ఐ ఎన్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: తూర్పు, రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వ హణకు కలెక్టర్ చక్రధర్ బాబు ఆదేశాల మేరకు పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. ఎన్నికల నిర్వహణ సామాగ్రిని స్థానిక డీకే డబ్ల్యు కళాశాలలో అధికారులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఎన్నికల ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని కోరారు. ఎన్నికల కేంద్రాలలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని, అన్ని కేంద్రాలలో పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులతో పాటుగా అబ్జర్వేటర్లు, వెబ్ కాస్టింగ్ సిబ్బందిని కూడా నియమించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ మొత్తం రికార్డు చేయనున్నామని కమిషనర్ వెల్లడించారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆకాంక్షించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజ క వర్గ ఇంచార్జి అబ్దుల్ అజీజ్, జాతీయ టీడిపి క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వర రావు స్థానిక టీడీపీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నీ పోలింగ్ కేంద్రాల్లో ప్రభుత్వం వారు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం డీ కే మహిళా కళాశాలలో కలెక్టర్ చక్రధర్ బాబు ను కలిసి కొన్ని అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో డూప్లికేట్ ఓట్లు రావటం సహజమని అయితే ఈ ఎన్నికల్లో పదవ తరగతి కూడా చదవని వారు ఒక ప్రణాళిక ప్రకారం పట్టభద్రుల్లా దొంగ ఓటు నమోదు చేసుకున్నారని కలెక్టర్‌కు తెలిపారు. అలా గుర్తించిన ఓట్ల వివరాలు కలెక్టర్ కు తెలిపారు. రేపు పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసు కోవాలని కోరారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ, పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోవాలని, ఓటు శాతం పెరిగితే మార్పులు ఎలా ఉంటాయో తామే చూడాలని పిలుపునిచ్చారు. టీడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వారితో పాటు రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, రాజా నాయుడు, పెంచల్ నాయుడు, సాబీర్ ఖాన్, కంటే సాయి, కనపర్తి గంగాధర్, బాల కృష్ణ చౌదరీ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి కాకర్ల ట్రస్ట్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర -నెల్లూరు: కలిగిరి మండలంలోని ఎపినాపి గ్రామంలో ఎస్‌సి కాలని నందు పోతి పోగు మాలకొండ రాయుడు ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోలిపోయిన సమాచారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ దృష్టికి గ్రామస్థులు తీసుకు రాగ, ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి పరామర్శించి పది వేలు తక్షణ సహాయం అందించారు. అనంతరం గుండె జబ్బు తో బొర్రా సుజాత,బొర్రా నాగార్జున దంపతులు మరణించగా, వారి కుటుంబాన్ని పరామ ర్శించి, మరణించిన నాగార్జున తల్లికి 20 వేల రూపాయల సహాయం అందించారు. -పసి బిడ్డ తల్లి,భర్త చనిపోయి ఇబ్బందులతో ఒంటరిగా జీవిస్తున్న పోతి పోగు నిర్మలకు 5 వేల రూపాయల సాయం అందించారు. అనంతరం అంగవైకల్యంతో ఉన్న ముద్ద మహీధర్ ను పరామర్శించి వారి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మలబంటి కొండయ్య ను పరా మర్శించి వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం మేకలు కాచుకుంటూ జీవిస్తున్న పోతిపోగు బసవమ్మ మేకలు మరణించగా 10 రూపాయలు తక్షణ నగదు సహాయం అందించారు.అదే గ్రామంలో పోతిపోగు కోటేశ్వరరావు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, భరోసాగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సురేష్ గారి వెంట మాజీ మండల కన్వీనర్ భాస్యం నరసింహనాయుడు, మాజీ సర్పంచ్లు నల్లపనేని సుబ్బ రాయుడు, నల్లపనేని చంద్రమౌళి, గోగుల వెంకటేశ్వర్లు, పోతిపోగు కొండయ్య మరియు నల్లపనేని మహేష్, రమణయ్య తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.